డ్రగ్స్‌తో కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ బుచ్చయ్య

దవాఖాన వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రభుత్వ జనరల్ దవాఖానలో ప్రసూతి వార్డును పరిశీలిస్తున్న కలెక్టర్

- **కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్‌నగర్, జూన్ 23 : మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖాన ఆవరణ, వార్డులను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. సోమవారం జనరల్ దవాఖాన కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖాన వార్డుల్లో శుభ్రం లేకుండా ఉండడం గమనించి దవాఖానలో పరిశుభ్రత నిర్వహణలో ఎటువంటి ఆలసత్వం ప్రదర్శించరాదన్నారు. దవాఖానలో సదరం యూడీఐడీ ప్రత్యేక వైఖల్య గుర్తింపు కార్డు జారీ చేసే క్యాంప్‌ను పరిశీలించారు. దవాఖానలోని అన్ని వార్డులను, మెడికల్ సర్జికల్ గదులను తనిఖీ చేశారు. అదేవిధంగా దవాఖానలో ఉన్న వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. వెల్‌నెస్ సెంటర్‌లో ఫార్మసీ రిజిస్ట్రేషన్ ఒకటే గదిలో నిర్వహించడాన్ని గమనించి దవాఖాన ప్రాంతంలో ఖాళీ స్థలాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. వెల్‌నెస్ సెంటర్ సిబ్బంది వైద్యసేవలు సక్రమంగా అందించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు అందించే ఆహారం వండే వంట గది పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్, డీఎం హెచ్‌వో డాక్టర్ కృష్ణ, డాక్టర్ శశికాంత్, ప్రోగ్రాం అధికారి భాస్కర్‌నాయక్, డీఆర్‌డీవో నర్సింహులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 23 : ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వందకు పైగా ఫిర్యాదులు, వినతులు అందాయి. అనంతరం కలెక్టర్ పలు ప్రభుత్వ పథకాలు, వాటి అమలు, క్షేత్రస్థాయిలో పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌కు అంబులెన్స్ వితరణ

యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీకి అంబులెన్స్‌ను బహూకరించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.22.50లక్షల విలువైన అంబులెన్స్‌ను మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న రెడ్‌క్రాస్‌కు యూనియన్ బ్యాంక్ అంబులెన్స్‌ను బహూకరించడం అభినందనీయమన్నారు. అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రెడ్‌క్రాస్ ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, మేనేజర్ మురళీకృష్ణ, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, వైస్ చైర్మన్ శామ్యూల్, సభ్యులు లయన్ రమణయ్య, తిరుపతిరెడ్డి, మేనేజర్ నర్సింహ, సిబ్బంది వసుంధర, లత, రవి, ఆంజనేయులు ఉన్నారు.

మత్తు పదార్థాల బారిన పడొద్దు

- **పేట అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

నారాయణపేట టౌన్, జూన్ 23 : యువత దేశానికి వెన్నెముక లాంటి వారని, మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోరాదని పేట అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా సోమవారం దివ్యాంగులు వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహ, సీడీపీవో జయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి..

జడ్చర్లటౌన్/బాలానగర్ (రాజా పూల్) జూన్ 23 : డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలంగాణ నార్కోటిక్ విభాగం డీఎస్పీ బుచ్చయ్య సూచించారు. జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోని హెట్రో కంపెనీలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నార్కోటిక్ విభాగం డీఎస్పీ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయన్నారు. ప్రధానంగా డ్రగ్స్, గంజాయి, గుట్కా, తదితర మత్తుపదార్థాలతో ఆరోగ్యం తోపాటు ఆర్థికంగా నష్టపోతారని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవితాలు గడిపాలని చెప్పారు. అదేవిధంగా రాజా పూల్ మండలానికి చెందిన యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రాజాపూర్ ఎస్సై శివానందం అన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ డ్రగ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం రాణా పరిధిలోని తిర్మలాపూల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్, ఎస్సై జయప్రసాద్, పోలీసు సిబ్బంది, హెట్రో కంపెనీ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మొక్కకు నీరు పోస్తున్న అదనపు కలెక్టర్

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జూన్ 23 : విద్యార్థులు డ్రగ్స్, మద్యం, బీడీ, సిగరెట్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై విక్రమ్ సూచించారు. డ్రగ్స్ నివారణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు మండలంలోని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల ఆవరణలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఎస్సై హాజరై మాట్లాడారు. గ్రామాల్లో గంజాయి, నాటు సారా లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే తమకు సమాచారం అందజేయాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పోలీస్ సిబ్బంది మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సురేశ్ బాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించాలి

నారాయణపేట టౌన్, జూన్ 23 : ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 66 ఫిర్యాదులు వచ్చాయి. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలను క్షున్నంగా పరిశీలించిన కలెక్టర్ వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు..

వానాకాలం సీజన్‌లో జూన్23 వరకు జిల్లాలోని 1,70,974 మంది రైతుల ఖాతాలలో రూ.229 కోట్ల 54లక్షల నిధులు జమచేయడం జరిగిందని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మొత్తం 13 మండలాల్లో 1,83,500 మంది రైతులు ఈ పథకానికి అర్హులని గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకోసం రూ. 262కోట్ల 19లక్షల నిధులను రైతుల ఖాతాలలో జమ చేయడానికి చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా కొనసాగించడం జరుగుతుందన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

దేవరకద్ర, జూన్ 23 : ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని కోరుతూ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, తాసీల్దార్ కృష్ణయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన అధికారులతో మాట్లాడుతూ మండలంలోని పెద్దరాజ ముల్ గ్రామ సమీపంలో ఉన్న వాగులో నుంచి కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, దీంతో భూగర్భజాలలు అడుగంటి పోతున్నాయన్నారు. ఇసుక అక్రమ రవాణాను నివారించి రైతుల పంటలను కాపాడాలని కోరారు.

ఒలింపిక్ డే రన్

ఒలింపిక్ రన్‌ను ప్రారంభిస్తున్న వెంకటేశ్

నారాయణపేట, జూన్ 23 : ఒలింపిక్ డేను పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ స్టేడియం నుంచి ఒలింపిక్ డే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేశ్ క్రీడా జ్యోతిని వెలిగించి ఒలింపిక్ డే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 29 వ తేదీ వరకు వివిధ స్థాయిల్లో ఒలింపిక్ డే రన్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి, ఎస్ఐఫ్ సెక్రటరీ నర్సింహులు, వ్యాయామ ఉపాధ్యాయులు రత్నయ్య, రామకృష్ణారెడ్డి, అనంతసేన, శ్రీధర్ గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత

జడ్చర్ల టౌన్, జూన్ 23 : మున్సిపాలిటీ పరిధిలోని హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలో విద్య స్వేచ్ఛ ఫౌండేషన్, యువ జాగృతి ఫౌండేషన్ సంయుక్తంగా సోమవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, పలకలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు మాధవి, జ్యోత్స్న, ఆ సంస్థల సభ్యులు మధుసూదన్‌రెడ్డి, బాల స్వామి, మహేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.425 of 2024
Between
SHIRIRAM CHITS (P) LTD.
BR. Mahabubnagar ... **Disputant**
And
Sameena Begum and others ... **Opponents**
To **NOTICE**
1. Sameena Begum W/o Md. Khaja Rahmee mudduin, aged 36 years, Occ: Business, H.No.1-94, Back side of Block Office, Badepally, Jadcherla, Mahabubnagar - 509301.
2. Mohd. Ameeruddin S/o Mohd. Jabbar, aged 51 years, Occ: Business, R/o H.No.MIG-28, APHB Colony, Jadcherla, Mahabubangar - 509301.
3. Dilshad Fathima W/o Mohd. Ameeruddin, aged 44 years, Occ: Business, R/o H.No.MIG-28, APHB Colony, Jadcherla, Mahabubnagar - 509301.
...**Opponents 1 to 3**
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabub nagar on **28-06-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 23 : సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఉచిత శిక్షణకు ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సునీత తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సివిల్స్ కోచింగ్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ డీడీ మాట్లాడుతూ అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జులై 7వ తేదీలోగా నిర్దేశిత వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. వివరాలకు 040 -23546552, 8121626423లను సంప్రదించాలన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

నిరుపేదల అభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయం

నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీ అరుణ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 23 : పేదల అభ్యున్నతికి భారత సేవాశ్రమ సంఘం పనిచేయడం ఎంతో అభినందనీయమని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని షాసాబ్‌గుట్ట ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతివిద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చెరుకోవాలన్నారు. భారత సేవాశ్రమ సంఘం ప్రధాన కార్యదర్శి మునీశ్వర నందజీ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో 21 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్, లయన్ జితేందర్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మహబూబ్‌నగర్, జూన్ 23 : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మెట్టుగడ్డ ప్రాంతంలోని ప్రెస్‌క్లబ్‌లో ముడా నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటర్, ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అందరినీ కలుపుకొని ముందుకు పోవాలని, మీ సమస్యలను నా దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, నాయకులు వెంకటేశ్, సురేందర్‌రెడ్డి, తళ్లి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరేందర్ చారి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌గౌడ్, కోశాధికారి యాదయ్య, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్, జాయింట్ సెక్రటరీలు సతీశ్, మణికుమార్, కృష్ణ, ఈసీ మెంబర్లు, పలువురు బ్యూరో ఇన్‌చార్జులు ఉన్నారు.

ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పెంచిన చార్జీలు తగ్గించాలి

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నారాయణపేట, జూన్ 23 : విద్యార్థులకు భారం మోపుతున్న బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి, జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్‌డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్‌పాస్ చార్జీలను రూ.300 నుంచి రూ.500 వరకు, రూ.500 నుంచి రూ.800 పెంచడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు బస్‌పాస్ కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. పాఠశాలలు ప్రారంభమై పది రోజులు పూర్తవుతున్నా గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు ఆటోలు, జీపులను ఆశ్రయిస్తున్నారని, రూ.30 నుంచి రూ.50 వరకు వాహనాల నిర్వాహకులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్, కోస్గి, మక్తల్ ప్రాంతాలకు వెళ్తున్న బస్సుల్లో ఖాళీ లేదన్న సాకుతో స్టేజీల వద్ద బస్సులను నిలపడం లేదన్నారు. అనంతరం డిపో అదనపు మేనేజర్ వాహిదకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, నిర్మల, లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

జడ్చర్ల టౌన్, జూన్23 : జడ్చర్ల కోర్టులో న్యాయవాదుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఓ మహిళ న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్ల కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాలి కిషోర్ మాట్లాడుతూ జడ్చర్ల కోర్టులో కక్షిదారుల ఎదుట తోటి న్యాయవాదులు తోపాటు కోర్టు సిబ్బందిపై ఓ మహిళ న్యాయవాది దురుసుగా ప్రవర్తించినందుకు గానూ ఇప్పటికే జడ్చర్ల పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు తెలిపారు. సదరు మహిళ న్యాయవాది తీరుపై తెలంగాణ బార్ అసోసియేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. సదరు న్యాయవాదిపై చర్యలు తీసుకునే వరకు విధులను బహిష్కరిస్తున్నట్లు మాలిక్‌షా కీర్ తెలిపారు.

కార్యక్రమంలో న్యాయవాదులు ప్రశాంత్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్, లక్ష్మీనారాయణ, ఇఫ్తేకా రొద్దీన్, మహేశ్వర్‌రెడ్డి, విశ్వేశ్వర్, జంగయ్య, రాములు, అశోక్‌కుమార్, యాదిరెడ్డి, తిరుపతి, పాండుకుమార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం పాత్రికేయుల పోరుబాట

- **సమస్య పరిష్కారం కోసం రిలే దీక్షలు చేపట్టిన జర్నలిస్టులు**

మహబూబ్‌నగర్, జూన్ 23: రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. పాలకుల చిన్నచూపు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో జర్నలిస్టుల జీవనప్రమాణాలు అత్యంత దారుణంగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ధర్నా చౌక్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు జర్నలిస్టుల ఇండ్లు ఇవ్వకూడదనే అంశంపై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు తీసుకోని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. డబుల్ బెడ్రూం ఇండ్ల సమస్యలు పరిష్కారించే వరకు రిలే దీక్షలు విరమించే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహ్మద్‌రఫీ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశోక్, గోపాల్, సభ్యులు పాల్గొన్నారు.

రిలే దీక్షలో మాట్లాడుతున్న సోమయ్య

ఘనంగా మురళీధర్‌గౌడ్ జన్మదిన వేడుకలు

కేక్‌కట్ చేస్తున్న మురళీధర్‌గౌడ్

భూత్పూర్, జూన్ 23 : మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుడు, కళాభూమి మురళీధర్‌గౌడ్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు చౌరస్తాలో భారీగా పటాకులు కాలిచారు. అనంతరం కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచులు నారాయణగౌడ్, సత్యనారాయణ, నర్సింహా గౌడ్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు సాయిలు, గోప్లాపూర్ సత్యనారాయణ, రాములాథోడ్, బాల స్వామి, నరేశ్‌గౌడ్, నర్సింహులెడ్డి, వెంకట్రాములు, శ్రీనివాస్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.

నేడు రైతులతో సీఎం ముఖాముఖి

నారాయణపేట, జూన్ 23 : వానకాలం సీజన్‌లో రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 38 రైతు వేదికలలో పండుగ వాతావరణంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులందరూ రైతు వేదికల్లో పాల్గొనాలని కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నారాయణపేట రూరల్, జూన్ 23 : మండలంలోని వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలలో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్యాలయ సూపరింటెండెంట్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. తమ వేతనాలు సకాలంలో రాక పోషణతో పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే తమ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింహ, కృష్ణయ్య, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలి

ధన్వాడ, జూన్ 23 : 18 నెలలుగా మధ్యాహ్న భోజన బిల్లులను చెల్లించాలని కోరుతూ సోమవారం ఎంఈవో గాయత్రికి ఏజెన్సీలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ త్వరలోనే బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సోమవారం వంటలు వండలేక విద్యార్థులు ఇంటికెళ్లి భోజనం చేశారు. వినతిలో వెంకటేశ్, లక్ష్మీరేఖ, భీమమ్మ, అనంతమ్మ, సాయమ్మ, లక్ష్మి, గీత పాల్గొన్నారు.

ఎర్గట్‌పల్లిలో మెగా వైద్య శిబిరం

ఊట్కూర్, జూన్ 23 : మండలంలోని ఎర్గట్‌పల్లిలో సోమవారం ఉట్కూర్ ఐశ్వర్య క్లినిక్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ భరత్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 300మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ భరత్ కుమార్‌ను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.

కిరణ్‌కుమార్‌కు సన్మానం

మిడ్జిల్, జూన్ 23 : మిడ్జిల్ మండలం రాణిపేటకు చెందిన కిరణ్‌కుమార్ సాఫ్ట్ బాల్ జాతీయజట్టుకు ఎంపిక కావడంతో గ్రామానికి చెందిన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయజట్టుకు ఎంపికైన కిరణ్‌కుమార్ ఈనెల 2 నుంచి 6వ తేదీ వరకు థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన ఏవియేషన్ గేమ్స్‌లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన కిరణ్‌కుమార్‌ను సోమవారం గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. జాతీయజట్టుకు ఎంపికైన కిరణ్‌కుమార్ వారు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కర్నికోట మల్లేశ్, ఇస్మాయిల్, శ్రీను, హెచ్ఎం మోహన్‌రావు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

జోరుగా మట్టి తరలింపు

ధన్వాడ, జూన్ 23 : మండలంలోని పెద్దచెరువు నుంచి జోరుగా అధికార పార్టీకి చెందిన నాయకులు అక్రమంగా నల్లమట్టిని తరలిస్తున్నారు. కలెక్టర్ అనుమతి ఉందంటూ నాయకులు దర్జాగా నల్లమట్టిని తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు చేస